క్లుప్తంగా

నిదానంపాటి అమ్మవారికి పూజలు

దాచేపల్లి : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నిదానంపాటి అమ్మవారికి ఆదివారం ప్రత్యేకంగా పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి బోనాలు సమర్పించారు. అమ్మవారికి కుంకుమబండ్లు కట్టి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

వైద్యం కోసం ఆర్థికసాయం అందజేత



దాచేపల్లి : మండలంలోని కాట్రపాడు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆళ్లగడ్డ పుల్లంరాజు వైద్య ఖర్చుల నిమిత్తం వారధి ఫౌండేషన్ ఆదివారం ఆర్థిక సాయం అందించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో పుల్లంరాజు బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన పుల్లంరాజు వైద్యం ఖర్చుల నిమిత్తంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తగరం ఆనంద్‌కుమార్ ఫౌండేషన్ తరుపున రూ. 21వేలు అందించారు. కార్యక్రమంలో సభ్యులు వట్టెపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, ఆంజనేయరాజు, భాస్కర్, మరియదాసు పాల్గొన్నారు.

రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

దాచేపల్లి : రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కేసానుపల్లి రైల్వేగేట్ సమీపంలో వస్తున్న క్రమంలో సూమారుగా 25 సంవత్సరాలు వయస్సున్న యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల చిందరంకావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనతో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 నిమిషాల పాటు నిలిచింది. జీఆర్పీ పోలీసులు ఘటన స్థలంకు చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. మృతుడు గామాలపాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుడికి మతిస్థిమితం సక్రమంగా ఉండదని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న జీఆర్పీ కానిస్టేబుల్ సునీల్ చెప్పారు.

సాగర్‌మాత ఆలయంలో ప్రత్యేక పూజలు



విజయపురిసౌత్: శాంతి, సమాధానం, ప్రేమ, కరుణ భక్తులకు ప్రసాదించాలని ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ అన్నారు. ఆదివారం సాగర్‌మాత దేవాలయంలో నిర్వహించిన దివ్యబలిపూజా కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. పరిశుద్ధాత్మ అయిన ఏసుక్రీస్తుకు జన్మను ప్రసాదించిన సాగర్‌మాత ఆశీస్సులు మీ అందరియందున ఉంటాయని, ఆ తల్లిని భక్తి విశ్వాసాలతో పూజిస్తే కోరికలతో పాటు పాపాలు సైతం చెరిగిపోతాయని ఉద్బోధించారు. అనంతరం భక్తులు దేవాలయంలో తలనీలాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆ తరువాత దేవాలయ ప్రాంగణంలో జరిగిన తేరు ప్రదక్షిణలో భక్తులు పాల్గొన్నారు.

నేడు దుర్గిలో ప్రభుత్వ విప్ పీర్కే పర్యటన

దుర్గి: దుర్గిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా అభివృద్ధి మండల చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మూడు జిల్లాల రీజనల్ కన్వీనర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలు హాజరుకానున్నారని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్ తెలిపారు. సోమవారం ఉదయం 11గం''లకు నూతనంగా నిర్మించిన దుర్గి 2 సచివాలయం ప్రారంభించనున్నారు. అనంతరం ఇటీవల నూతనంగా పీఏసీఎస్ అధ్యక్షుడుగా ఎన్నికైన కటకం రామారావు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతారు. స్థానిక పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గురజాల : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు, వైద్యుడు చల్లగుండ్ల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని చల్లగుండ్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు బండారు చిరంజీవి, అక్కినపల్లి సైదులు , క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



కల్వర్టు, రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికి రెండు కళ్లని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రెంటచింతల గ్రామ శివార్లోని నేంద్రవాగుపై కల్వర్టు, 3కి.మీ.ల మెటల్ రహదారి అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేసి మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోసం సీఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా మేలు రకాలైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. విపత్కరపరిస్థితుల్లో రైతులకు అండగా ఉండేందుకు పలు పథకాలను అమలుచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ అమలుచేస్తూ దేశానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి సీఎం జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల జీవన స్థితిగతులను మెరుగు పరిచేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కనీవినీ ఎరుగని రీతిలో అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు, ఆయన పచ్చమీడియా చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టి మరోసారి జగనన్నను ఆశీర్వాధించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోయపాటి మరియదాసిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యులు మోర్త ఉమ, మండల పార్టీ యూత్ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, ఉప సర్పంచ్ ఏరువ ప్రమీల విజయ భాస్కర్‌రెడ్డి, ఏరువ ప్రతాప్‌రెడ్డి, దేవిరెడ్డి నారపరెడ్డి, ఏలూరి సత్యం, బొంకూరి తిరుపతిరావు, మాలపాటి రాయపురెడ్డి, మేస్త్రి సీతారామయ్య, మర్రి ఫిలోమిన్‌రాజు, బొల్లెద్దు ఇన్నయ్య తదితరులున్నారు.

ఈద్గా నిర్మాణం చేపట్టి ముస్లింలకు కానుకగా ఇస్తా



ముస్లిం మత పెద్దలతో ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: రెంటచింతలలో ఈద్గా నిర్మాణం చేపట్టి ముస్లింకు కానుకగా ఇస్తానని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సర్పంచ్ ప్రభుత్వ విప్ పీఆర్కేను రెంటచింతల ముస్లిం పెద్దలు కలిసి 30 సం. నుంచి ఈద్గా లేకపోవడం వల్ల వివిధ పర్వదినాల సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని..తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్కే మాట్లాడుతూ స్థానిక రేగులమాన్యంలో ఈద్గా నిర్మాణానికి 50 సెంట్ల భూమిని కేటాయించి చదును చేయించడంతోపాటు ప్రహరీ గోడ నిర్మాణంచేయడానికి తన వంతు సహాయం చేస్తానని హామీనిచ్చారు. వెంటనే ఈద్గా స్థలం సేకరణకు తహసీల్దార్‌తో మాట్లాడి దృష్టిపెట్టాలని సూచిస్తానన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కేను కలిసిన వారిలో జామియా మర్కస్ మసీద్ చైర్మన్ షేక్ తండా సైదా, సైదులు, చాంద్‌బాబు, దస్తగిరి, జబ్బార్, నన్నేసా, జహీర్, బాజీ, సిద్ధిక్, బాజీవలి తదితరలున్నారు.

ఘనంగా జ్యోతి మహోత్సవాలు



జ్యోతులు పట్టుకుని పాల్గొన్న రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పావతిరామయ్య

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని బాలవికాస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వద్ద వేంచేసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జ్యోతి మహోత్సవాలు శనివారం రాత్రి 11 గం. నుంచి ఆదివారం ఉదయం 12 గం. వరకు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో తొగటి వీరక్షత్రీయులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేకంగా అలంకరించి వాహనంపై శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని మేళతాళాలతో భారీగా బాణాసంచా కాలుస్తూ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. మొత్తం 8 జ్యోతులు పట్టుకుని భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ 13 గం.ల పాటు నిర్వహించిన ఈ గ్రామోత్సవంతో గ్రామంలో ఆధ్యాత్మికమైన వాతావరణం నెలకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం పెద్ద శెట్టి పల్లా నర్సింహారావు, ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాలువాయిగేటు సర్పంచ్‌గా చింతా సుబ్బారావు



పాలువాయిగేటు సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న చింతా సుబ్బారావు

పాలువాయిగేటు(రెంటచింతల): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని అర్హులైన ప్రజలకు అందచేస్తూ వారి సమస్యలను పరిష్కరించి మన్ననలను పొందాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పాలువాయిగేటు గ్రామ సర్పంచ్‌గా పదవిబాధ్యతలను చేపట్టిన చింతా సుబ్బారావు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శౌంఠిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి ఎంపీపీ చింతా ఆదినారాయణ, మండల యూత్ అధ్యక్షులు గొట్టం చిన బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీ లావు రత్నాకర్‌రావు, పార్టీ నేతలు కేశబోయిన నారాయణ, పూలపల్లి శ్రీనివాసరెడ్డి, తోట రామారావు, చల్లా సుబ్బయ్య, దేవళ్ళ శ్రీనివాసరావు, చింతా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏసీ కల్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాసు



కల్యాణ మండపం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: పట్టణంలోని జానపాడు రోడ్డులో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి ఏసీ కల్యాణ మండపాన్ని గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరు కాలానికి అనుగుణంగా అభివృద్ధి చేసుకోవడంతో ముందు ఉండడం అభినందనీయమన్నారు. గతంలో ఈ కల్యాణ మండపం మామ్ములుగా ఉన్న దాని నేడు అందరి సహాయ, సహకారాలతో ఈ రోజు ఏసీ కల్యాణ మండపంగా తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, సీనియర్ నాయకులు భవనాశి యల్లారావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు, కౌన్సిలర్ గర్నె నాగేశ్వరరావుతోపాటు ఆర్యవైశ్య నాయకులు మద్దాలి సుబ్బయ్య, మద్దాలి శివ, సైదారావు, కట్టమూరి శంకర్‌రావు, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

బ్రహ్మా'రథం'



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నాదెండ్ల: నాదెండ్లలో కొలువైన గంగాపార్వతీ సమేత మూలస్థానేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈనెల 2 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామి కల్యాణం, నంది వాహన సేవ, పొన్నమాను వాహన సేవలు నిర్వహించారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించటం ఆనవాయితీ. ఇదే ఆలయంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రథోత్సవంలో భక్తులు రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. ఈ సందర్భంగా నాదెండ్ల శివనామస్మరణతో మార్మోగింది. అనంతరం దొంగలదోపోత్సవం, గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు.

కొచ్చర్ల అంకాల పరమేశ్వరి తిరునాళ్ల



ఈపూరు : కొచ్చర్ల గ్రామంలోని అంకాల పరమేశ్వరి తిరునాళ్ల ఆదివారం జరిగింది. భక్తులు అధికసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆరు భారీ విద్యుత్ ప్రభలు ఆకట్టుకున్నాయి. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా పోలీసులు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల అభివృద్ధికి పాటు పడాలని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు, మండలంలోని రేగులగడ్డ గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్‌గా జక్కుల వెంకాయమ్మ కొండలు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామంలో నూతనంగా నిర్మించిన లూథరన్, ఆర్‌సీఎం చర్చిలను ప్రారంభించారు. ఎంపీడీఓ వై.రాజగోపాల్ గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్‌గా వెంకాయమ్మచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పులిచింతల ముంపు గ్రామమైన రేగులగడ్డను, మరలా గ్రామస్తులందరూ కలిసి కట్టుగా ఒకే చోట ఉండే విధంగా నూతనంగా గ్రామాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటికే గ్రామంలో స్కూల్ నిర్మాణం చేపట్టామని, మురుగు కాల్వల పనులు చేట్టామని తెలిపారు. త్వరలోనే అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి గ్రామంలో నూతనంగా ముత్యాలమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అలవాల లక్ష్మి స్వామి, మాజీ సర్పంచ్ నాగేశ్వరావు, అలవాల కొండలు, మండల కన్వీనర్ సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, మండల నాయకులు షైదా తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేటటౌన్: అక్రమ మద్యం కేసులో నిందితుడిని అరెస్ట్‌చేసి అతని వద్ద నుంచి 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్ఐ సురేంద్రబాబు ఆదివారం తెలిపారు. మార్కెట్ సెంటర్ సమీపంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని తెలిపారు. అక్కడ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న శివశంకర్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి తమిళనాడు రాష్ట్రానికి చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపరచినట్టు ఎస్ఐ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



వినుకొండ(నూజెండ్ల) : రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన నూజెండ్ల మండలం గుండ్లకమ్మ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. మృతుని వయసు దాదాపు 30 సంవత్సరాలు ఉండవచ్చని, బ్లూ టీషర్ట్, తెలుపు షార్ట్ ధరించి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే స్థానిక రైల్వే పోలీసులను సంప్రదించాలని వారు తెలిపారు.

సామూహిక ఉపనయనాలు



సామూహిక ఉపనయనాలు కార్యక్రమంలో ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు

చిలకలూరిపేట: ఆదిత్య బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ఞాన్ విహార్ పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో సామూహిక ఉచిత ఉపనయన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ఈ కార్యక్రమం కొనసాగింది. సమితి గౌరవ అధ్యక్షుడు చల్లా హనుమత్ విజయకుమార్ మాట్లాడుతూ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక ఉపనయన కార్యక్రమానికి సహకరిస్తున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ముత్తనపల్లి శివరామకృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎస్.హనుమత్‌శాస్త్రి, సమితి అధ్యక్షుడు ఏకా మారుతీశర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: రాష్ట్రంలో ప్రజా రంజక పాలన అందిస్తూ, ప్రజా దీవెనలతో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చే 2024 ఎన్నికల్లో మరలా అధికారంలోకి వచ్చేది ఖాయమని గురజాల శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెన్నాయపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండవరోజు ఆదివారం నిర్వహించారు గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు, రాష్ట్రాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గడిచిన నాలుగేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తెలియజేస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, ప్రజలు వీటిని గమనిస్తున్నారని, త్వరలోనే విపక్షాలకు దిమ్మతిరిగేలా ప్రజలు బుద్ధి చెపుతారనని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ రూ.లక్ష నుంచి లక్షన్నర వరకు పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ జె.శివాయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీలు చింతపల్లి నన్నే, చల్లగుండ్ల లక్ష్మయ్య, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాదు, సర్పంచుల సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అల్లాభక్షు, మాజీ యూత్ కన్వీనర్ నరసింహారెడ్డి, గ్రామ సర్పంచ్ మండ్ల మంగమ్మ, ఎంపీటీసీ సభావత్ లక్ష్మీశ్రీనివాస్‌నాయక్, యార్డు డైరెక్టర్ ఈర్ల కాశమ్మ సుబ్బారావు, గ్రామ ఇన్‌చార్జి రామకోటయ్య, మాజీ సొసైటీ అధ్యక్షుడు వట్టె రామిరెడ్డి, ఎస్‌సీ సెల్ మండల కన్వీనర్ పోలె జాన్ సైమన్, గ్రామ నాయకులు బాలు నాయక్, మరియదాసు, కాశిరెడ్డి, అన్నపరెడ్డి రామిరెడ్డి, మండల నాయకులు షైదా, అనిల్‌కుమార్, జానీ, నరసింహారెడ్డి, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేష్, విద్యుత్ శాఖ ఏఈ మస్తాన్, ఎంపీడీఓ వై.రాజగోపాల్, ఈఓఆర్‌డీ వెంగళరావు, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందన



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రభుత్వ విప్ పీఆర్కే

మాచర్ల: పట్టణంలో టౌన్ ఫస్ట్‌గా నిలిచిన పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సన్మానించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పల్నాటి ప్రాంతంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి మంచి మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన తమ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చినందుకు విద్యార్థులందరికీ ఎమ్మెల్యే శుభాభినందనలు తెలిపారు. పట్టణంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

వెల్దుర్తి: 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని శిరిగిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దిరిసినాల శ్రీవల్లి మొదటి స్థానంలో నిలవగా, కండ్లకుంట మోడల్ స్కూల్ విద్యార్థిని టి నాగ మల్లీశ్వరి 567 ద్వితీయ స్థానం, మండాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె ప్రవళ్ళిక 566, శిరిగిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అజయ్ కుమార్ 556 మార్కులు సాధించారు. వీరిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. మారుమూల ప్రాంతంలోని పాఠశాలలో చదివినప్పటికి మంచి మార్కులు సాధించిన వారిని పలువురు అభినందించారు.



తెల్లవరపు నాగమల్లేశ్వరి



వాంకడావత్ దుర్గాబాయి

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని విద్య



దేశావతు బాల స్వామి నాయక్

కారెంపూడి: క్రమ శిక్షణతో చదువుకుంటే ప్రభుత్వ పాఠశాలలోనే ఒత్తిడి లేని విద్యాభ్యాసం చేసే అవకాశం ఉంటుందని పదో తరగతిలో 569 మార్కులు సాధించిన కారెంపూడి గిరిజన బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి దేశావతు బాలస్వామినాయక్ అన్నారు. బొల్లాపల్లి మండలం ఇరుపుకుంట తండాకు చెందిన బాలస్వామి నాయక్ అక్షరాభ్యాసం నుంచి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాడు. ఐదవ తరగతి నుంచి కారెంపూడి ఏపీటీడబ్ల్యూ ఆర్ పాఠశాలలో చదివాడు. గతంతో పోలిస్తే గిరిజన గురుకులాల్లో మెరుగైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని బాలస్వామినాయక్ సంతోషం వ్యక్తం చేశాడు. ట్రిపుల్ ఐటీ సీటు వస్తే చేరతానని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలనేదే తన లక్ష్యమన్నారు. తండ్రి తులశ్యానాయక్ మూడెకరాల పొలం ఉన్న సన్నకారు రైతని తమ అక్కను డిగ్రీ చదివిస్తున్నాడని తమ్ముడిని కూడా (9వ తరగతి) చదివిస్తున్నాడని ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్, అమ్మఒడి, ఇతర ఉచిత విద్యా సౌకర్యాల వల్ల తాము ఇంట్లో వారికి ఆర్థికంగా భారం కాకుండా చదువుకుంటున్నామని బాలస్వామినాయక్ సంతోషం వ్యక్తం చేశాడు.

అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



అభయాంజనేయస్వామి విగ్రహం



మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పిడుగురాళ్ల: మండలంలోని జానపాడు గ్రామంలో సుమారు 38 అడుగుల భారీ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం వైభవంగా జరిగింది. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞ హోమాలు నిర్వహించారు. మేళతాళాలతో మంగళవాయిద్యాలతో, మకర తోరణాలతో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠను జయప్రదంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా హాజరయ్యారు. స్వామి వారి విగ్రహం గ్రామానికి చెందిన కూరపాటి కొండలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అలాగే గ్రామస్తుల సహాయ, సహకారాలతో ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

38 అడుగుల విగ్రహం ప్రతిష్ఠ

పిడుగురాళ్ల: జానపాడు గ్రామంలో సచివాలయ సమీపంలో సుమారు 38 అడుగుల ఎత్తు గల శ్రీ అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరై ముందుగా స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఇంత పెద్ద విగ్రహం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కూరపాటి కొండలు, ఉన్నం నరసింహారావు, డాక్టర్ ఉన్నం నాగమల్లిఖార్జునరావు, ఉన్నం శ్రీనివాసరావు, షేక్ మస్తాన్‌వలితోపాటు పలువరు నాయకులు, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

గురజాల : నేటి నుంచి వేసవి కాలపు శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిణి సీహెచ్ హిమ భార్గవి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహించు శిక్షణ శిబిరాలను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవడానికి ఈ శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.